




# ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి



వెల్దుర్తి మండలంలోని పిఏసిఎస్ గోడౌన్‌ను గురువారం తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రారెడ్డి సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. రైతులు తీసుకొచ్చిన వరి ధాన్యం నిల్వలు, రవాణా ఏర్పాట్లు, కొనుగోలు ప్రక్రియపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దుర్తి శివసాయి రైస్ మిల్‌కు వడ్లు నిల్వ చేయుటకు గోడౌన్ కేటాయించినట్లు తెలిపారు.

# శివ్వంపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తూప్రాన్ డివిజన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ పోలీస్ సిబ్బందిని ఆదేశించారు.గురువారం శివ్వంపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు.స్టేషన్‌లోని రికార్డుల నిర్వహణ,పెండింగ్ కేసుల వివరాలు,కంప్లయింట్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు.




# ప్రతి గింజకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి





ధాన్యం కొనక రైతును రోడ్డెక్కించిన కాంగ్రెస్ ప్రభుత్వం

రైతు కష్టం నీటిపాలు - ప్రభుత్వ వైఫల్యంపై రైతులు ఆగ్రహం

రైతు కష్టాలు పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్ : ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి




# ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు





**రాయికోడ్ మే 28 (ప్రజా జ్యోతి):** మండలంలోని ముస్లిం సోదరులు బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగను గురువారం భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లోని ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ముస్లిం సోదరులు కొత్త దుస్తులు ధరించి పెద్ద సంఖ్యలో ప్రార్థనలకు హాజరయ్యారు. ప్రత్యేక నమాజ్ అనంతరం శాంతి భద్రతలు, ప్రజల సుఖశాంతి కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని "ఈద్ ముబారక్" అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు కొత్త దుస్తుల్లో సందడి చేస్తూ పండుగ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పండుగ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. సామరస్యానికి ప్రతీకగా హిందూ, ముస్లిం ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు మార్చుకోవడం విశేషంగా నిలిచింది. పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాయికోడు పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ముఖ్య ప్రార్థనా స్థలాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మండల ప్రజలు శాంతియుత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకున్నారు.

# సైబర్ మోసం లోన్ ,కారు ఇస్తామని చెప్పి 3 లక్షల 92 వేలు మోసం చేశారు.లి. సీ ఐ. వెంకటరెడ్డి కంగ్టి










**కల్హే ర్. 28.,మే. ప్రజా జ్యోతి** నిండా మునిగిన బాధితుడు. కల్హే ర్ మండలం చెందిన ఊహరెడ్డి  సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైనకల్హే ర్ మండల గ్రామానికి చెందిన ప్రముఖ వ్యక్తి యొక్క సైబర్ నేరగాళ్ల  ముసగువలలో చిక్కి నాలుగు లక్షల రూపాయలను పోగొట్టుకున్నాడు అపరిచితం ఫోన్ కాల్లుగా నీ మెసేజ్లు గాని ఎవరైనా తక్కువగా వడ్డీకి ఎక్కువ లోన్ ఇస్తామని ఆశ చూపించే వారి ఎలాంటి మెసేజ్లు గాని కాంటాక్ట్ గాని ఎంచుకోకూడదు ఎన్నో రకాలుగా నాటక రూపాలలో మెసేజ్లు రూపాలలో పోలీసులు నష్టాల గురించి చెప్తున్నా ప్రజలకు చైతన్యం పరుస్తున్న జరిగే మోసాలు ఆగడం లేద ని మోసాలు చేసేవాళ్ళు రకరకాల సవాళ్లను మోసాలు చేయడంలో దిట్టగా మారినట్లు ప్రజలు గుసగుసలాడుకుంటున్నరు .అనే వ్యక్తి కి 9065045337 నెంబర్ నుండి గుర్తు తెలియనీ వ్యక్తి ఫోన్ చేసి నీకు 80 లక్షలు లోన్ మరియు ఒక కారు గిఫ్ట్ గా ఇస్తున్నాము అని చెప్పి కొన్ని డాక్యుమెంట్స్ పంపించారు అది చూసి ఇతను నమ్మి ముందుగా 20 లక్షలు వేస్తున్నాము అని చెప్పి బ్యాంక్ రిసెప్ట్ పెట్టినారు, మీకు ఇవి రావాలంటే ప్రాసెసింగ్ ఫీ,+టూ ఉంటుంది అని చెప్పి 20 వేలు వేయించుకున్నాడు, తరువాత మీకు సీబీఐ పెర్మిషన్ కావాలి అని చెప్పితే నమ్మి విడతల వారిగా 3,92,000/- రూపాయలు వివిధ అకౌంట్స్ లలో నుండి పంపినాడు,ఇంకా పంపాలి లేకుంటే (సిబిఐ )మిమ్మలిని అరెస్ట్ చేస్తుంది అని బెదించడంతో మోసపోయామని గ్రహించి 1930 కి కాల్ చేసి పిర్యాదు చేసినాడు దీని పై కల్హే ర్.పీస్ పరిధిలో కేసు నమోదు చేయడం జరిగింది, ఎవరైనా లోన్ వచ్చింది అని గానీ, లాటరీ వచ్చింది అని గానీ , మిమ్మలిని అరెస్ట్ చేస్తాము అని ఫోన్ చేస్తే ఎట్టిపరిస్థితుల్లో రెస్పాండ్ కావద్దు, లేదంటే మీరు మోసపోతారు జాగ్రత్త గా ఉండాలి అని కోరుతున్నాం.. ప్రజలకి ఎన్నో రకాల విధాలుగా సైబర్ మోసాలపై అవగాహన కలిగిస్తున్న ప్రజల యొక్క మంచిని మంచి వ్యక్తిత్వాన్ని గ్రహించి మోసగాళ్లు మోసం చేయడంలో ముందుంటున్నారు ఇలాంటి మోసాలు జరగకుండా ఉండాలంటే కచ్చితంగా ఎవరికి ఎలాంటి ఓటీపీలుగా ఎవరు ఏదైనా ఆశ చూపిస్తే అటువంటి దానికి ఆశపడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు కోరుకుంటున్నారు.

## ఇందాత్ కాలనీలో నీటి సమస్య పరిష్కారం

- కౌన్సిలర్ బాణపూర్ రాజును అభినందించిన కాలనీవాసులు




**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 28:** నారాయణఖేడ్ పట్టణంలోని ఇందాత్ కాలనీలో తలెత్తిన నీటి సమస్యపై స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ బాణపూర్ రాజుకు తెలియజేశారు. సమస్యను వెంటనే గుర్తించిన కౌన్సిలర్ మున్సిపల్ అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టారు. దీంతో మున్సిపల్ నీటి సరఫరా మేనేజర్ దేవదాస్ ఆధ్వర్యంలో కాలనీలో నీటి సరఫరా నిర్వహించారు. స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటి పంపిణీ కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బాణపూర్ రాజు మాట్లాడుతూ.. ఎంపీ, ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్, కమిషనర్ సహకారంతో ఇందాత్ కాలనీలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేపడతామని తెలిపారు. సమస్య పరిష్కారానికి సహకరించిన మున్సిపల్ అధికారులకు, డ్రైవర్ శ్రవణ్ కుమార్, సిబ్బంది అంజన్న కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## స్వాన్ ఇండియా టీజీ జిల్లా నూతన కమిటీ నియామకం. టీ. జి. రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ సత్యం.





**కల్హే ర్. 28.మే. ప్రజా. జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణ ఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం మాసంపల్లికి గ్రామానికి చెందిన బేగరి రమేష్. స్వాన్ ఇండియా టీజీ జిల్లా కమిటీ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా . ఎంపిక చేయడం జరిగింది. జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింలు, కార్యవర్గ సభ్యులు వర్షిత్, శివ, వినయ్, జీవిత, సౌమ్య, జ్యోతి తదితరులను ఎన్నుకున్నారు. టీజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.సత్యం నియామక పత్రాలను అందజేశారు. సభ్యులు ఉన్నారు.. ప్రజల కొరకు తమ సామాజిక వర్గానికి విద్యాసామాజిక ప్రామాణిక అన్ని రంగాలలో అత్యుత్తమ శిక్షణ కొరకు ప్రభుత్వం

# ప్రతి గింజకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి





**ధాన్యం కొనక రైతును రోడ్డెక్కించిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**రైతు కష్టం నీటిపాలు – ప్రభుత్వ వైఫల్యంపై రైతులు ఆగ్రహం**

**రైతు కష్టాలు పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్ : ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 28:** వెల్దుర్తి మండల కేంద్రంలో రైతుల సమస్యలపై బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యకర్తలు, భారీ సంఖ్యలో రైతులు ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. రోడ్డుపై ధర్నా చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో ప్రాంతం మార్మోగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, గత 45 రోజులుగా ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో రైతులు తెచ్చిన వరి ధాన్యం పేరుకుపోయి ఉందని, వర్షాలు పడుతుండటంతో రైతుల కష్టం నీటిలో కలిసిపోతుందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పగలు రాత్రి తేడా లేకుండా ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభు త్వంపూర్తిగా విఫల మైందని మండి పడ్డా రు. రైతు ధాన్యం వర్షంలో తడుస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చూస్తూ కూర్చుందని, రైతుల కష్టాలు కనిపించడం లేదా అంటూ ప్రభు త్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున



ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసనలో పాల్గొన్న రైతులు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి బస్తాలు పేరుకుపోతున్నా అధికారులు స్పందించడం లేదని, వర్షాలకు తడిసిపోతే నష్టపోయేది రైతేనని వాపో యారు. ప్రభుత్వం వెంటనే స్పందించి లారీలు ఏర్పాటు చేసి ధాన్యం తరలింపును వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అండగా నిలిచి ప్రతి గింజ కొనుగోలు చేశారని, రైతు సంక్షేమానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని నాయకులు గుర్తు చేశారు. ప్రస్తుతం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి దురదృష్టకరమని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి




**– ఆర్డీఓ స్పష్టమైన ఆదేశాలు**

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 28:** వెల్దుర్తి మండలంలోని పిఏసిఎస్ గోడౌన్‌ను గురువారం తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రారెడ్డి సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. రైతులు తీసుకొచ్చిన వరి ధాన్యం నిల్వలు, రవాణా ఏర్పాట్లు, కొనుగోలు ప్రక్రియపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దుర్తి శివసాయి రైస్ మిల్‌కు వడ్లు నిల్వ చేయుటకు గోడౌన్ కేటాయించినట్లు తెలిపారు. అయితే ఈ గోడౌన్‌లో వెల్దుర్తి సెంటర్‌కు సంబంధించిన ధాన్యమే మాత్రమే నిల్వ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్న వరి ధాన్యాన్ని వచ్చే మూడు రోజులలో పూర్తిగా తరలించి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సెంటర్ ఇంచార్జ్‌కు ఆదేశించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతుల ధాన్యం



ఎక్కువ రోజులు కేంద్రాల్లో నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని ఆర్డీఓ సూచించారు. రైతులకు నష్టం కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆరవ నర్సింగ్ రావు తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కల్హేర్ మండలంలో ఘనంగా భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు నిర్వహణ.



**కల్హే ర్. 28.మే. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మండల కేంద్రమైన కల్హేర్ మండలంలోని. మార్డి. మీర్ఖంపేట్ బీబీపేట్. కృష్ణపూర్. కల్హే ర్. పలు గ్రామాల్లో గురువారం బక్రీద్ పండుగ వేడుకలను ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే సాంప్రదాయ దుస్తులు ధరించి స్థానిక ఈద్గాలు, మసీదులకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) నిర్వహించారు.. దైవ ఆజ్ఞను మించిన ఏ శక్తి లేదు. తల్లిదం డ్రులు కంటే గొప్ప ప్రపంచంలో ఎవరు లేరు ఇచ్చిన మాట నిలబెట్టడమే మనిషి యొక్క కర్తవ్యం త్యాగం నిజాయితీ నిలబడడమే మనిషి యొక్క జీవితానికి అర్థం అని. ఇబ్రహీం అలైహి సలాం యొక్క అనుకరణ ను నేటి కీ కూడా ముస్లింలు పాటించుచున్నారు బక్రీద్ పండుగ గొప్ప నిదర్శనం. ముస్లింలకు సోదరులకు రాజకీ య. నాయకులు. వక్తలు. పండితులు. పలువురు ప్రత్యేకంగా బక్రీద్ పండుగ శుభాకాంక్షలు ఉంటూ ఒకరికి ఒకరు కలుసుకుని పండుగ శుభాకాంక్షలు తన తోటి మిత్రులకు బంధువులకు శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంతోషంగా పండుగ నిర్వహించుకోవడం జరిగింది. ఎలాంటి అవాంచిన్య సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసుల సహకారం మరియు రెవెన్యూ సిబ్బంది వైద్యశాఖ ఇతర సిబ్బంది సహసకరల వలన ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పండుగను నిర్వహించుకోవడం జరిగింది.

## రహదారిపై పడిన చెట్టు తొలగింపులో... అధికారుల నిర్లక్ష్యం



**రాయికోడ్ మే 28 (ప్రజాజ్యోతి)** మండలంలోని ప్రధాన రహదారైన హైదరాబాద్--రాయికోడ్--నారాయణఖేడ్ మార్గం ద్వారా కర్ణాటక మరియు వివిధ ప్రాంతాలకు నిత్యం భారీగా రాకపోకలు కొనసాగుతున్నాయి. అయితే ఇటీవల భారీ వర్షం కురవడంతో రోడ్డుపై పెద్ద చెట్టు కూలి పడినప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు తొలగింపు చర్యలు చేపట్టకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా ఉన్నతాధికారులు మండల స్థాయి వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పలుమార్లు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, కిందిస్థాయి అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రహదారిపై చెట్టు ఉండటంతో వాహనదారులు ప్రమాద భయంతో ప్రయాణం సాగించాల్సి వస్తోంది. ముఖ్యంగా రాత్రి సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేసున్నారు. ప్రజలు, వాహనదారులు వెంటనే స్పందించి రహదారిపై పడిన చెట్టును తొలగించి, అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## అన్నదాత అగ్రహిస్తే..
## జగమంతా ఉపవాసమే!

**కూలి పెంచాలని కొందరు.. వేతనాలు చాలవని మరికొందరు..**
**మద్దతు ధర కోసం 'కర్షకుడి' రోదనలు**

**(ప్రజాజ్యోతి) సమాజంలో ప్రతి** ఒక్కరికీ తమ హక్కులు తెలుసు.. తమ శ్రమకు తగ్గ ప్రతిఫలం కావాలని పోరాడటమూ తెలుసు. కార్మికులు జీతాలు సరిపోవడం లేదని రోడ్డెక్కుతారు, ప్రభుత్వ అధికారులు వేతనాలు పెంచాలంటూ ధర్నాలు చేస్తారు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ప్యాకేజీలు చాలవంటూ నిరసనలు వ్యక్తం చేస్తారు. కానీ, వీరందరి కంటే మిన్నగా.. నిత్యం నిప్పుల చుట్టలాంటి ఎండలో, వణుకు పుట్టించే చలిలో తన రక్తాన్ని చెమటగా మార్చి దేశానికి అన్నం పెట్టే రైతన్న దీన పరిస్థితి మాత్రం ఏటా దారుణంగా మారుతోంది.

**కూలీలు అలిగితే కొద్దిరోజులు.. అన్నదాత అలిగితే యావత్ ప్రపంచం కల్లోలమే!**

జీతాలు ఇవ్వడం లేదని ఉద్యోగులు విధులను, పనులను బహిష్కరిస్తే కొన్ని రంగాలు కాసేపు స్తంభించిపోవచ్చు. అంతమాత్రాన దేశం పడిపోయేదేమీ ఉండదు. కానీ, అదే అన్నదాత ఆరుగాలం శ్రమించి పంట పండించడం ఒక్క సీజన్ మానేస్తే.. యావత్ ప్రపంచం ఆకలితో కల్లోలమై పోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఐటీ రంగం నిలిచినా, కార్మాగారాలు మూతపడినా మనిషి బ్రతకగలడు గానీ, కర్షకుడు నాగలి పక్కనబెడితే మానవాళి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ఇదే నేటి నగ్నసత్యం!

**మద్దతు ధర కోసం రాస్తారోకోలా?**

ఇంతటి గొప్ప సత్యాన్ని సమాజం, పాలకులు పూర్తిగా మర్చిపోయారు. అందరి జీతాలు వాటంతట అవే పెరుగుతుంటే.. తాము పండించిన పంటకు కనీస మద్దతు ధర ఇవ్వాలని, సరైన సమయంలో ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు రోడ్లపైకి వచ్చి రాస్తారోకోలు చేయాల్సి రావడం ఈ దేశ దౌర్భాగ్యం. ఐకేపీ కేంద్రాల్లో నెలల తరబడి తూకం కోసం వేచి చూస్తూ, అకాల వర్షాలకు పసిడి గింజలు తడిసి ముద్దవుతుంటే గుండెలు పగిలేలా రోదించడం పాలకుల ఉదాసీనతకు అద్దం పడుతోంది.

**కూలికి ఉన్న విలువ.. కూడు పెట్టే రైతుకు లేదా?**

సమాజంలో అన్ని వర్గాల డిమాండ్లను నెరవేర్చే ప్రభుత్వాలు.. అందరికీ అన్నం పెట్టే అన్నదాత కన్నీటిని మాత్రం ఎందుకు తుడవడం లేదు? కూలీకి ఉన్న విలువ, సాఫ్ట్‌వేర్ శ్రమకు ఉన్న గుర్తింపు.. రాత్రింబవళ్లు శ్రమించే కర్షకుడికి ఎందుకు దక్కడం లేదు? కొనుగోలు కేంద్రాల్లో నిబంధనల సాకులు పక్కనబెట్టి, తడిసిన ధాన్యాన్ని సైతం మద్దతు ధరకే కొనుగోలు చేసి రైతుకు తక్షణ భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉంది. దేశానికి వెన్నుముక లాంటి రైతన్నను నిర్లక్ష్యం చేయడం అంటే.. యావత్ దేశ భవిష్యత్తును ఆకలి కోరల్లోకి నెట్టడమే అవుతుంది!

## సగానికి తగ్గిన వెంచర్ ఇన్వెస్ట్‌మెంట్స్

వెంచర్ క్యాపిటల్, ప్రయివేట్ ఈక్విటీ(పీఈ) ఫండ్స్ పెట్టుబడులు గత నెలలో సగానికి క్షీణించాయి. వెరసి ఏప్రిల్‌లో 38 డీల్స్ ద్వారా 2.7 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ప్రధానంగా డాలరుతో మారకంలో రూపాయి క్షీణత, రాజకీయ భౌగోళిక ఆందోళనలు దెబ్బతీశాయి. ఐవీసీఏ, కన్సల్టెన్సీ సంస్థ ఈవై విడుదల చేసిన నివేదిక ప్రకారం 2025 ఏప్రిల్‌తో పోలిస్తే విలువలో 50 శాతం తగ్గాయి. 2026 ఏప్రిల్‌లో 83 లావాదేవీలు నమోదయ్యాయి. ఇవి 29 నెలల కనిష్టంకాగా.. గతేడాది ఏప్రిల్‌లో 134, ఈ ఏడాది మార్చిలో 131 ట్రాన్సాక్షన్స్ జరిగాయి. డాలరుతో మారకంలో రూపాయి 96 స్థాయికి పడిపోవడం, అధికస్థాయిలలో కొనసాగుతున్న ముడిచమురు ధరలు, రాజకీయ భౌగోళిక ఆందోళనలు పెట్టుబడులను ప్రభావితం చేసినట్లు ఈవై పార్ట్‌నర్ వివేక్ సోనీ పేర్కొన్నారు. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఆల్టర్నేటివ్స్ 28.3 కోట్ల డాలర్ల పెట్టుబడులు గత నెలలో నమోదైన అతిపెద్ద డీల్‌గా నివేదిక తెలియజేసింది. బెంగళూరు, పుణేలలో ఆర్ఎంజెడ్

# గూడూరు శ్రీగురుపీఠంలో గురువారం ప్రత్యేక పూజలు

## --అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించిన జిన్నారం శివకుమార్ గౌడ్ దంపతులు





**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 28:** మండలంలోని గూడూరు శ్రీగురుపీఠం మరో ఆధ్యాత్మిక కేంద్రంగా వెలుగొందుతోంది.గురువారం శ్రీదత్తాత్రేయ మహాస్వామి,శ్రీ షిరిడి సాయినాథునికి విశేష పూజలు నిర్వహించారు.ఉదయం సాయిబాబా అభిషేకం,విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించగా,అనంతరం సాయినాథునికి అభిషేకం,అష్టోత్తర అర్చనలు ఘనంగా జరిగాయి.ఈ పూజా కార్యక్రమాలు గురుపీఠం ప్రధాన అర్చకులు శాస్త్రుల నటరాజ్ శర్మ,శాస్త్రుల హర్ష శర్మ ఆధ్వర్యంలో కన్నుల పండుగలా నిర్వహించారు. షోడోపచార పూజ ప్రారంభంలో ట్రస్ట్ సభ్యులు,దాతల పేర్లతో గోత్రనామాలతో సంకల్ప పూజ చేశారు.అనంతరం శ్రీదత్తాత్రేయ మహాస్వామి పంచాయత గురుపరంపర దత్తావతారుల దేవాలయంలో ప్రత్యేక పూజలు, మంగళహారతి సమర్పించారు.భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేందుకు ప్రతిరోజూ భజన కీర్తనలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు గురుపీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురుపీఠ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ దంపతులు,జిన్నారం సూర్యం గౌడ్,స్థానిక సర్పంచ్ నరసయ్య,కొంతాన్‌పల్లి సత్యనారాయణ గౌడ్, మురళి, వీరస్వామి,శ్రీకాంత్,విశ్వశ్రీ లా ఛాంబర్స్ సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# శివ్వంపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ







**శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయమన్న తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్**

**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 28:** శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తూప్రాన్ డివిజన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ పోలీస్ సిబ్బందిని ఆదేశించారు.గురువారం శివ్వంపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు.స్టేషన్‌లోని రికార్డుల నిర్వహణ,పెండింగ్ కేసుల వివరాలు,కంప్లయింట్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు.బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించిన సిబ్బందిని అభినందించారు.స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని,మహిళలు,వృద్ధుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని వారు అన్నారు,రాత్రి వేళల్లో గస్తీని మరింత ముమ్మరం చేయాలని,పాత నేరస్థుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు.గ్రామీణ ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు.పోలీసులపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయాలని స్పష్టం చేశారు.పెండింగ్ కేసుల పురోగతిని కూడా డీఎస్పీ సమీక్షించారు.ఈ కార్యక్రమంలో శివ్వంపేట ఎస్ఐ మధుకర్ రెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పవన్‌పై కామెంట్స్..
## బీజేపీ ఫైర్

**హైదరాబాద్ :** ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై ఆంధ్రప్రదేశ్‌లో నమోదైన కేసుల విషయంలోలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సంఘీభావ సమావేశం ఇప్పుడు రెండు రాష్ట్రాల రాజకీయాల్లో తీవ్ర దుమారానికి దారితీసింది. నాగేశ్వర్‌కు మద్దతు తెలపాల్సిన వేదికపై, కొందరు వక్తలు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లక్ష్యంగా వ్యక్తిగత దూషణలకు దిగడం రాజకీయ రంగు పులుముకుంది. అభిప్రాయ ప్రకటనా స్వేచ్ఛను అణచివేస్తున్నారంటూ మొదలైన ఈ చర్చ, కొద్దిసేపటికే దారి తప్పింది. వేదికపై ఉన్న కొందరు వక్తలు ఏపీ రాజకీయాల గురించి మాట్లాడుతూ, పవన్ కల్యాణ్ వ్యక్తిగత జీవితం , ఆయన తీరుపై అత్యంత అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదమయింది. సంఘీభావ సభ కాస్తా పవన్ కల్యాణ్ టార్గెట్ సభగా మారిపోయిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలపై బీజేపీ సీనియర్ నేత విష్ణువర్ధన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. పవన్ కల్యాణ్‌పై కొంతమంది చేసిన అనుచిత వ్యాఖ్యలు, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల మధ్య ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలను ఏపీ బీజేపీ నుండి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 12 సంవత్సరాల తర్వాత కూడా ప్రాంతీయ భేదాలు, ప్రజల సెంటిమెంట్ రెచ్చగొట్టడం దేనికి సంకేతం? ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమే కానీ వ్యక్తిగత దూషణలు, ప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ఎలాంటి స్థానం లేదన్నారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ తన తప్పును తానే ఒప్పుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజా వేదికలపై మాట్లాడే ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రెస్ క్లబ్ సమావేశంలో చేసిన వ్యాఖ్యల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో జనసేన శ్రేణులు భగ్గుమన్నాయి. పవన్ కల్యాణ్‌ను వ్యక్తిగతంగా దూషించిన వారిపై చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేస్తున్నారు. పవన్ గౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడిన మేధావులను బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ వివాదంపై మేధావి వర్గంలో కూడా చీలిక కనిపిస్తోంది. నాగేశ్వర్‌పై కేసులను ఖండించడంలో తప్పు లేదని, కానీ అదే సమయంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులను వ్యక్తిగతంగా దూషించడం వల్ల అసలు సమస్య పక్కదారి పడుతుందని కొందరు సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయపడుతున్నారు. రాజకీయ విమర్శలకు, వ్యక్తిగత దూషణలకు మధ్య ఉన్న గీతను మేధావులు గుర్తించకపోతే వారి విశ్వసనీయత దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నారు.

## పార్క్ చేసిన వాహనాల నుంచి
## వస్తువుల మాయం

**ఆదిలాబాద్ :** హైవేలపై ప్రయాణించే లారీ డ్రైవర్లు, క్లీనర్లకు కునుకులేకుండా చేస్తున్న ఒక భారీ అంతర్రాష్ట్ర ముఠా ఆగడాలను ఆదిలాబాద్ జిల్లా పోలీసులు అడ్డుకున్నారు. పక్కా ప్లానింగ్‌తో అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో భారీ వాణిజ్య వాహనాలను మాయం చేస్తున్న ఈ ముఠా నెట్‌వర్క్ హర్యానా నుంచి మహారాష్ట్ర వరకు విస్తరించి ఉంది. ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ నేతృత్వంలో పోలీసులు చేపట్టిన ఆపరేషన్‌లో ముగ్గురు కీలక నిందితులు చిక్కారు. మావల బైపాస్ రోడ్డు వద్ద పోలీసులు సాధారణంగా వాహన తనిఖీలు చేస్తున్నారు. ఆ సమయంలో తెల్లటి టయోటా ఎటియోస్ కారు అనుమానా స్పదంగా కనిపించింది. పోలీసులను చూడగానే ఆ కారులో ఉన్న వారు పరారయ్యేందుకు ప్రయత్నించారు. అయితే అప్రమత్తమైన పోలీస్ బృందం వారిని వెంబడించి ముగ్గురిను అదుపులోకితీసుకున్నారు. వారిని విచారిస్తే దేశవ్యాప్తంగా సాగుతున్న భారీ వాహనాల చోరీల వెనుక ఉన్న అసలు రహస్యాలు వెలుగులోకి వచ్చాయి. అరెస్టు అయిన నిందితులు అంతరాష్ట్ర నేరాల్లో ఆరితేరిన వారు. హర్యానాకు చెందిన సలీం వృత్తిరీత్యా ట్రక్ డ్రైవర్. హైవేలపై వాహనాల కదలికలపై ఇతనికి పూర్తి అవగాహన ఉంది. రెండో వ్యక్తి నఫీస్ ఖాన్. హర్యానాలోని మేవాత్ జిల్లాకు చెందిన ఇతను కూడా ట్రక్ డ్రైవరే. భారీ వాహనాలను సులువుగా నడపడంలో దిట్ట. ఇంతియాజ్ మూడోవాడు. రాజస్థాన్‌లోని భరత్‌పూర్ జిల్లాకు చెందిన మెకానిక్. వాహనాల లాక్ సిస్టమ్‌ను వైరింగ్‌ను నిమి?ల్లో ఛేదించడం ఇతని స్పెషాలిటీ. వీరితోపాటు మరో ఏడుగురు ఉన్నట్టు గుర్తించిన పోలీసులు వారిపై కేసులు పెట్టారు. తమ వద్ద ఉన్న టయోటా కారులో వివిధ రాష్ట్రాల హైవేలపై తిరుగుతూ పెట్రోల్ బంకులు, లేదా నిర్మానుష్య ప్రాంతాల్లో పార్క్ చేసిన ఐషర్, టిప్పర్ వంటి భారీ వాహనాలను లక్ష్యంగా చేసుకుంటారు. మెకానిక్ సహాయంతో వాహనం తలుపు గ్లాస్ పగులగొట్టి స్టీరింగ్ లాంగ్ విరగ్గొడతారు. ఇగ్నిషన్ వైరింగ్‌ను కట్ చేసి డైరెక్ట్ కనెక్షన్ ద్వారా వాహనాన్ని స్టార్ట్ చేస్తారు. దొంగలించిన వాహనాన్ని వెంటనే మహారాష్ట్ర లేదా గుజరాత్ రాష్ట్రాలకు తరలిస్తారు. దొంగలించిన వాహనాన్ని కేవలం గంటల వ్యవధిలోనే విడిభాగాలుగా విడగొట్టేస్తారు. ఆ భాగాలను విడివిడిగా అమ్మేస్తారు. ఆనవాళ్లు దొరక్కుండా చేస్తారు. నిందితుల నుంచి ప్రస్తుతం టయోటా కారుతోపాటు మూడు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. వారిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

## శంషాబాద్ పేరు మార్చాలి

**హైదరాబాద్ :** దివంగత ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 103వ జయంతి వేడుకలు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణ రాష్ట్రాల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చేసిన కృషిని.. ఆయన తీసుకువచ్చిన పథకాలను.. ప్రజలు, నాయకులు గుర్తు చేసుకుంటున్నారు. తెలంగాణలో పార్టీలకు అతీతంగా ఎన్టీఆర్‌కు నివాళులు అర్పిస్తున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ సీనియర్ నేత, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు .. కీలక డిమాండ్ చేశారు. హైదరాబాద్ శంషాబాద్‌లో ఉన్న రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు నందమూరి తారకరామారావు పేరును పెట్టాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు పరిధిలోని వసంత్ నగర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే.. కీలక వ్యాఖ్యలు చేశారు. తాను రాజకీయాల్లోకి వచ్చిందే ఎన్టీఆర్ స్ఫూర్తితో అని వెల్లడించారు. తనకు ఓటు హక్కు వచ్చిన తర్వాత తొలి ఓటును టీడీపీకే వేశానని.. అందుకు కారణం ఎన్టీఆరేనని గుర్తు చేసుకున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న సమయంలో చేసిన అరాచకాలను తట్టుకోలేక ఎన్టీఆర్.. టీడీపీని ఏర్పాటు చేసి.. కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పటేల్, పట్వారీ వ్యవస్థను ఎన్టీఆర్ రద్దు చేశారని.. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని తీసుకువచ్చి.. పేదల ఆకలి తీర్చారని వెల్లడించారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు.. ఇప్పుడు ఎన్నో పార్టీలకు ఆదర్శమని గుర్తు చేశారు. ఇక శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు ఎన్టీఆర్ పేరు పెట్టాలని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు.. కేపీహెచ్‌బీలోని 3 ఎకరాల్లో బీఆర్ఎస్ పార్టీ హయాంలో ఎన్టీఆర్ పేరు మీద ఒక పాఠశాల భవనాన్ని ప్రారంభించామని.. అయితే దాన్ని పూర్తి చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మాధవరం కృష్ణారావు తేల్చి చెప్పారు.

## తడిసిన ధాన్యం విషయంలో
## రైతులు ఆందోళన చెందవద్దు

**వర్షానికి తడిసిన 10 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లుకు తరలింపు**

**అధికార యంత్రాంగం ముమ్మర చర్యలు**

**రాజన్న సిరిసిల్ల :** తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని అధికార యంత్రాంగం భరోసా ఇస్తుంది. అకాల వర్షాలకు తడిసిన వెంటనే ధాన్యం రైస్ మిల్లుకు తరలించి రైతాంగానికి భరోసా ఇచ్చింది. జిల్లాలో అకాల వర్షం కురిసి ముస్తాబాద్ మండలం పోతుగల్ లోని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం వెంటనే స్పందించింది. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచనతో ఐకేపీ, పౌర సరఫరాల శాఖ అధికారులు కొనుగోలు కేంద్రానికి చేరుకొని దాదాపు 10 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని వెంటనే నామాపూర్ గ్రామంలోని బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ కు తరలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేసి భరోసా కల్పించారు. జిల్లాలో నిన్నటివరకు 2 లక్షల 23 వేల 709 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండేలా సూచనలు చేస్తున్నామని, వర్షం కారణంగా ధాన్యం తడిస్తే రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ధాన్యం కొనుగోలు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

## వేగంగా ధాన్యం అన్లోడింగ్ జరగాలి

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



**కొల్చారం (ప్రజాజ్యోతి) మే 28 :** వేగంగా ధాన్యం అన్లోడింగ్ జరగాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ గోడౌన్ నిర్వాహకులను ఆదేశించారు. గురువారం కొల్చారం మండల వరిగుంతం గ్రామంలోని గోడౌను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వరి ధాన్యం కొనుగోలు , నిల్వ కోసం ఏర్పాటు చేసిన గిడ్డంగిని పరిశీలించారు. సేకరించిన వరి ధాన్యాన్ని ఈ గిడ్డంగి లో నిల్వ చేయనున్నట్లు తెలిపారు. గిడ్డంగిలోని నిల్వ సామర్థ్యం, అందుబాటులో ఉన్న సౌకర్యాలు , భద్రతా ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ధాన్యం అన్లోడింగ్ త్వరగా జరగాలని, లారీలను, లేబర్ ను అందుబాటులో ఉంచుకోవాలని, అన్లోడింగ్ ఆలస్యం జరగకుండా మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్లోడింగ్ లో హమాలీని షిఫ్ట్ ల ప్రకారం పని చేయించాలన్నారు. ఈ కార్య క్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ ఈద్-ఉల్-అధా



**ప్రజా జ్యోతి రేగోడు (మే 28):** బక్రీద్ (ఈద్–ఉల్–అధా) పర్వదినం సందర్భంగా రేగోడ్ మండలం కేంద్రంలోని ఈద్ గా వద్ద రేగోడ్ మరియు వివిధ గ్రామాల మైనార్టీ సహోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు అలై బలై తీసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పర్వీన్ చోటుమియా ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, త్యాగానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ అందరి జీవితాల్లో సుఖ శాంతులను నింపాలని ఆకాంక్షించారు. త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే గొప్ప సందేశాలన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఎంతోభక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సాంకేతమైన ఈ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలాషించారు. అల్లా దయతో ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని ప్రార్థించామన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సర్దార్ పటేల్, ఉస్మాన్ సాబ్, హమీదొద్దిన్, షాదుల్లా, ఫాజిల్, హఫీజ్, మొయిజోద్దీన్, లతీఫ్, సలీం, తాజోద్దీన్ జహంగీర్, సిరాజ్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.